
ప్రభాత తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
24-12-2024
మంగళవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 105 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## శ్యామ్ బెనగల్ కన్నుమూత

### హైదరాబాద్‌లో పుట్టి.. దేశానికే నచ్చి...

గత రెండేళ్లుగా తీవ్రమైన కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇటీవలే తన 90వ పుట్టిన రోజు జరుపుకొన్నారు. శ్యామ్ బెనగల్ అప్పటి హైదరాబాద్‌లో తిరుమలగిరి ప్రాంతంలో 1934లో డిసెంబర్ 14న జన్మించారు. ఆయన పూర్తిపేరు శ్యామ్ సుందర్ బెనగల్. అడ్వర్టైజింగ్‌లో కాపీ రైటర్‌గా కెరీర్ ప్రారంభించారు శ్యామ్ బెనగల్. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో చదువుకున్న ఆయన సామాజిక అంశాలపై సినిమాలు రూపొందించి దేశవ్యాప్తంగా పేరు సంపాదించారు. అంకుర్, నిశాంత్, మంథన్, జునూన్, నేతాజీ సుభాష్ చంద్రబోస్: ద ఫర్గాటెన్ హీరో వంటి చిత్రాలు ఆయనకు పేరు తెచ్చిపెట్టాయి. పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులు అందుకున్నారు. 2006నుంచి 2012 మధ్య రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు.

శ్యాం బెనగల్ ఇల్లు అల్వాల్ ఉంటుంది. గత 25, 30 ఏళ్లుగా ఆ ఇంట్లో ఎవరూ ఉండటం లేదు. శిథిలావస్థలో ఉంది. ఆయన 1955లోనే ముంబయికి వెళ్లిపోయారు.

శ్యాం బెనగల్ గురించి సినీ దర్శకుడు బి.నర్సింగరావు బీబీసీతో మాట్లాడుతూ ''నేను ఆయనను చాలాసార్లు కలిశాను. గతంలో మా ఇంటి వద్దనే శ్యాం బెనగల్ ఇల్లు కూడా ఉండేది. మొదటిసారి బేగంపేట ఎయిర్ పోర్టులో ఆయన్ను కలిశాను. ఆ సమయంలో ఆయన అనుగ్రహం సినిమా చేస్తున్నారు. శ్యాం బెనగల్ సినిమాలో నటించాలని అనుకున్నా, కుదర్లేదు. అప్పట్లో శ్యాం బెనగల్ నిజాం కాలేజీలో చదివేటప్పుడు ఫిలిం క్లబ్ మొదలుపెట్టారు. థియేటర్ కూడా నిర్వహించారు. ఆ తర్వాత ఆయన ముంబయికి వెళ్లిపోయారు'' అని చెప్పారు. 'చివరిసారిగా ఏడాదిన్నర కిందట ఆయనతో మాట్లాడాను. ఆరోగ్యం సరిగా లేదని చెప్పారు, ఎక్కువసేపు మాట్లాడలేకపోయారు' అని నర్సింగరావు అన్నారు.

**శ్యాంబెనగల్ తనకు ఎంతో ఆప్తమిత్రుడని బీబీసీతో చెప్పారు నటుడు శంకర్ మేల్కొటె.**

''నిజాం కాలేజీలో నాకన్నా మూడు సంవత్సరాలు సీనియర్. వయసులో నాలుగు సంవత్సరాలు పెద్దవాడు. ఆయనకు ఎప్పుడూ ఏదో ఒక సందర్భంలో గ్రీటింగ్స్ పంపుతుండేవాడిని. ప్రతి మెసేజ్, ఫోన్ కాల్‌కు స్పందించి మాట్లాడేవారు' అన్నారు మేల్కొటె. 'డయాలసిస్ చేస్తున్నారు అని చెప్పేవారు. అంతా బాగానే జరుగుతోంది అన్నారు. ఈ మధ్య మేసేజ్ చేసినా, ఆయన నుంచి సమాధానం రాలేదు' అని చెప్పారు. శంకర్ మేల్కొటే 1975లో శ్యాంబెనగల్ తీసిన నిశాంత్ సినిమాలో తొలిసారిగా నటించారు. అందులో ఆయన లాయర్ పాత్రలో నటించినట్లు చెప్పారు. ''శ్యాం బెనగల్‌కు ముందు నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది. ఆయన తండ్రి బొల్లారంలో ఫొటో స్టుడియో నిర్వహించేవారు. అలా ఫొటోగ్రఫీ, షూట్స్‌పై ఆసక్తి ఏర్పడింది. అల్వాల్ నుంచి నిజాం కాలేజీ వరకు సైకిల్‌పై వచ్చేవారు. అలా సైక్లింగ్ చాంపియన్ కూడా అయ్యారు. స్విమ్మింగ్ పోటీల్లోనూ ఆయన పాల్గొని ఛాంపియన్‌షిప్ గెలిచారు. నిజం కాలేజీ కొలీజియం అని మ్యాగజైన్ వచ్చేది. దాన్ని ఆయన రెండేళ్లపాటు ఎడిట్ చేశారు. ముంబయి వెళ్లాకే నేషనల్ ఎడ్వర్టైజింగ్ సహా వివిధ సంస్థల్లో కాపీ రైటర్‌గా పనిచేశారు. దాదాపు 500కుపైగా అడ్వర్టైజింగ్ ఫిలింలు చేశారు. అంకుర్ అనే సినిమా యాప్రాల్‌కు చెందిన ఒక యువకుడి కథ. తెల్లవారుజామున 5గంటలకే వెళ్లి షూట్ చేసేవారు. నేను, నా భార్య రమా అందరం కలిసి అప్పట్లో షూటింగ్ చూశాం. నిశాంత్ షూటింగ్ కూడా గుండ్లపోచంపల్లిలో జరిగింది. శ్యాం దర్శకత్వంలో ఆ సినిమాలో నటించడం ఎంతో గౌరవంగా భావిస్తాను. అప్పట్లో నాకు రూ.500 చెక్ ఇచ్చారు. ఎప్పుడు హైదరాబాద్ వచ్చినా నన్ను కలిసేవారు. కలిసి భోజనం చేసిన సందర్భాలు, మాట్లాడుకున్నవి ఎన్నో ఉన్నాయి'' అని బీబీసీతో చెప్పారు.

**అనేక అవార్డులు- ప్రశంసలు**
**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్2005**
**పద్మశ్రీ 1976, పద్మ భూషణ్ 1991**
**ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత పురస్కారం 2003**
**ఏఎన్నార్ జాతీయ అవార్డ్2013**
**నిశాంత్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా జాతీయ చలనచిత్ర అవార్డు 1976**
**మంథన్ సినిమాకు ఉత్తమ జాతీయ చలనచిత్ర అవార్డు 1977**
**జునూన్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా ఫిల్‌మ్‌ఫేర్ అవార్డు 1980**

## గత ఏడాది కాలంలో రికార్డు స్థాయిలో తమ ప్రభుత్వం 10 లక్షల ఉద్యోగాలు

ప్రధాని నరేంద్ర మోదీ



**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 23 :**

గత ఏడాది కాలంలో రికార్డు స్థాయిలో తమ ప్రభుత్వం యువతకు సుమారు 10 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. రోజ్‌గార్ మేలా వర్చువల్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రధాని మాట్లాడారు. 71 వేల మంది అపాయింట్‌మెంట్ లేఖలు అందజేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ స్థాయిలో ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ పథకాల్లో, ప్రోగ్రామ్‌ల్లో తమ ప్రభుత్వం ప్రత్యేక స్థానం కల్పించిందన్నారు. పారదర్శకత వల్లే రిక్రూట్మెంట్ ప్రాసెస్ వేగంగా జరిగినట్లు చెప్పారు. రిక్రూట్ అయినవారిలో ఎక్కువ శాతం మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. 26 వారాల మెటర్నిటీ లీవ్‌ను ఇవ్వడం వల్ల మహిళలకు తమ కెరీర్‌లో ఎక్కువ లాభం జరిగినట్లు ప్రధాని మోదీ చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద ఎక్కువ మంది లబ్ధిదారులు మహిళలే అన్నారు. దేశంలో మహిళా కేంద్రీకృత అభివృద్ధి జరుగుతున్నట్లు తెలిపారు. వీలైనంతగా యువత సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని తమ ప్రభుత్వం వాడుకుంటోందన్నారు. అనేక స్కీమ్‌లు ప్రారంభానికి వాళ్లు కేంద్రంగా మారినట్లు తెలిపారు.



## రేవంత్ మెగా హీరో

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై నెట్టింట ప్రశంసలు కనిపిస్తున్నాయి. శభాష్ రేవంత్ రెడ్డి.. అదీ దెబ్బ అంటే అని కామెంట్స్ వినపడుతున్నాయి. నిజానికి నిన్న అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది? అందులో నిజాలను ఎవరు అంగీకరించినా.. అంగీకరించకపోయినా అందులో నూటికి నూరుపాళ్లు నిజం ఉంది. ఒక ప్రాణం విలువను సినిమా టిక్కెట్ ను చించినట్లు చించి అవతలపడేయడం ఎంత వరకూ సమంజసం అని కూడా కొందరు ప్రశ్నిస్తున్నారు.**

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 23:**

టాలీవుడ్ లో హీరోలను, అందులోనూ మెగా కుటుంబాన్ని ఎదుర్కొనాలంటే ఎంతో కొంత ధైర్యం కావాలి. మెగా ఫ్యాన్స్ ను రాజకీయంగా దూరం చేసుకోవడానికి కూడా ఏ రాజకీయ పార్టీకి చెందిన నేత సాహసించరు.కానీ రేవంత్ రెడ్డి మాత్రం అంతటి ధైర్యాన్ని ప్రదర్శించారు. రేవంత్ ను పొగడ్తలతో ముంచెత్తడం కాదు కానీ.. ఒక సినిమాకు సంబంధించి బెనిఫిట్ షో కు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. టిక్కెట్ ధరలు భారీగా పెంచుకోవడానికి అంగీకరించిందీ ప్రభుత్వమే. కానీ అప్పుడు నిజానికి సినిమా హీరో ఏం చేయాలి? లేదా టాలీవుడ్ ఏం చేయాలి? ఒక పదకొండు గంటలు జైలులో అదీ న్యాయస్థానం రిమాండ్ విధిస్తే ఉండి వస్తే ప్రపంచమే మునిగిపోయినట్లు, ఇక ఎంతో అన్యాయం జరిగినట్లు అంతా ఒక్కటై అల్లువారి ఇంటికి పెద్దల నుంచి పిల్లల వరకూ క్యూ కట్టారు. సానుభూతి ప్రకటించారు. పదకొండు గంటలు జైలులో ఉండి వస్తేనే ఇంతటి సానుభూతి కనిపిస్తే, ఇక ప్రాణం పోయిన కుటుంబానికి కనీసం ఓదార్పు లేకపోవడం సిగ్గు చేటు కాదా? అన్న ప్రశ్నకు టాలీవుడ్ లో ఎవరైనా సమాధానం ఇస్తారా? అంటే అదీ లేదు.సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతోనే అల్లు అరవింద్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. నిజానికి హీరో యిజం అంటే ఏంది? జనం వెంట నడవాలి. అంతే కాని జనాన్ని తొక్కుకుంటూ పరుగులు పెట్టడం కాదు. ఒక్క పుష్ప సినిమా బెనిఫిట్ షోతో జరిగిన మరణం ఇంతటితో ఆగిపోదు. డబ్బుల కోసం భవిష్యత్ లో కూడా ప్రీ రిలీజ్ ఫంక్షన్ల పేరుతో ఫ్యాన్స్ ను ఎక్కడినుంచో రప్పించి ఒక ఐదు నిమిషాలు మాట్లాడి ముద్దులు గాల్లో పెట్టేసి వెళ్లిపోతారు. కానీ దూర ప్రాంతం నుంచి బస్సుల్లో, లారీల్లో, వాహనాల్లో వచ్చి అనేక మంది ప్రమాదాల బారిన పడి మరణించినా వారికి పట్టదు. వారికి బాక్సాఫీస్ వద్ద కరెన్సీ నోట్లు కలెక్షన్ల రూపంలో కనిపించాలే తప్ప, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఎవరు పట్టించుకోరు. ఒక స్టేట్ మెంట్ తో దులిపేసుకుపోవడం సినిమా ఇండ్రస్ట్రీలో సర్వసాధారణమయింది.అందుకే రేవంత్ రెడ్డి అందులో ఏం తప్పులేదు. ఆయన నిజంగా మానవత్వంతో ఒక నేతగా జనం ముందు నిజమైన హీరోగా నిలిచాడనే చెప్పాలి. ఎందుకంటే టాలీవుడ్ తో పెట్టుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడం అని ప్రతి రాజకీయ నాయకుడికి తెలుసు. కానీ రేవంత్ రెడ్డికి తన రాజకీయ భవిష్యత్ ను పక్కన పెట్టి ఆయన తీసుకున్న నిర్ణయం



### ట్రంప్ ప్రమాణానికి జిన్ పింగ్

2 లో



### టాలీవుడ్ వర్సెస్ సర్కార్..!

2 లో

## 30లోపు ఇందిరమ్మ అర్హుల ఎంపిక




**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సర్వే కొనసాగుతోంది. ఈనెల 30వ తేదీలోపు పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ వెంటనే లబ్ధిదారులను గురిస్తామని గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ప్రతి మండలంలో మోడల్ హౌజ్ నిర్మాణం చేస్తున్నట్లు ప్రకటించారు.**

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 23:**

ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం యాప్ సర్వే చేస్తోంది. ఈనెలాఖారు నాటికి సర్వే పూర్తి చేయాలని సర్కార్ భావిస్తోంది. ఇందుకు డెడ్ లైన్ కూడా విధించింది.యాప్ సర్వే పూర్తి అయిన వెంటనే లబ్ధిదారులను గుర్తిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మోడల్ ను ప్రతి మండలంలో కడుతున్నట్లు ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి... కల్లూరు మండలంలో ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాబోయే నాలుగు ఏళ్లలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా



### సీఎం అడిగినవాళ్లను అదరగొడుతున్నాడు..

## ప్రశ్నిస్తే పగబడుతున్నాడు

### మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్‌రావు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 23 :**

సీఎం రేవంత్‌రెడ్డి అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా క్రిస్మస్



### రోడ్డు కబ్జా చేసి ఇంటి నిర్మాణం

3 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రేవంత్ మెగా హీరో

శభాష్ అని చెప్పాలి. సరిపోదు. ఆ గట్స్ కేవలం పాలిటిక్స్ లో కొందరికే ఉంటుంది. అటువంటి గుండె ధైర్యం ఉన్న నేతల్లో రేవంత్ ఒకరిగా నిలిచిపోతాడు. వెండితెర మీద చూసి ఎగిరి గంతేసే ఫ్యాన్స్ సంగతి పక్కన పెడితే సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వరకూ అంతా రేవంత్ రెడ్డి వెంటే ఉంటారు. అందుకే ఇక బెన్ ఫిట్ షో ఉండవు.. ధరల పెంచము అన్న రేవంత్ నిర్ణయానికి యావత్ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఫిదా అవుతున్నారు. శభాష్ రేవంత్. మరో వైపు అల్లు అర్జున్ ఇంటి దగ్గర టెన్షన్ వాతావరణం నెలకుంది. ఆయన నివాసం ముందు ఓయూ జేఏసీ నిరసనకు దిగింది. ఇంట్లోకి వెళ్లి పూలకుండీలు పగలగొట్టారు నిరసనకారులు. కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణమంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాంపౌండ్ వాల్ ఎక్కి అల్లు అర్జున్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు స్టూడెంట్స్. పుష్ప 2 ప్రీమియర్ రోజు జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ సెక్యూరిటీ, నిరసనకారుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఆందోళనలతో అల్లు అర్జున్ ఇంటి దగ్గర భద్రత పెంచారు పోలీసులు.సంధ్య థియేటర్ ఘటనపై మాటల యుద్ధం కొనసాగుతుండగా.. ఫ్యాన్స్‌కు కీలక సూచనలు చేశారు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఫ్యాన్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఎవరినీ కించపరిచేలా పోస్టులు పెట్టకూడదని సూచించారు. కొన్ని రోజులుగా ఫ్యాన్స్ ముసుగులో ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. నెగెటివ్ పోస్టులు పెట్టేవారికి దూరంగా ఉండాలని ఫ్యాన్స్‌కు సూచించారు అల్లు అర్జున్.

## ప్రశ్నిస్తే పగబడుతున్నాడు

అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. అన్ని మతాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడన్నారు. రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు. అడిగినవాళ్లను అదరగొడుతుండని.. ప్రశ్నిస్తే పగబడుతుండని మండిపడ్డారు. అసెంబ్లీ లో రేవంత్ అన్ని అబద్ధాలు మాట్లాడుతూ.. అసెంబ్లీని అపవిత్రం చేశాడంటూ మండిపడ్డారు.

**రేవంత్ పాలనలో క్రైమ్ రేట్ 41శాతం పెరిగింది..**

రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 41శాతం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఏడాది పాలనలో 25వేల కేసులయితే.. రేవంత్ పాలనలో 35వేల కేసులు పెరిగాయన్నారు. పరిపాలనలో సీఎంగా.. హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఏడాదిలో తొమ్మిది మత కల్లోలాలు జరిగాయని.. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల గురించి సీఎం చేతులెత్తేశారన్నారు. నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని.. ఏడాది లో రూ 1.25 లక్షల కోట్లు అప్పుచేసి కాంట్రాక్టర్ల కు బిల్లులిచ్చి కమిషన్లు తీసుకున్నాడని మండిపడ్డారు. కొత్త పథకాలు ఏమి ఇయ్యలేదని.. ఉన్న పథకాలు బంద్ పెట్టిండని ఆరోపించారు. రైతు భరోసా ఎప్పుడూ ఇస్తావని.. అడిగితె రెండు గంటల ఉపన్యాసమంతా చెత్త అని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు. రైతులందరికీ ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు. కౌలు రైలును సీఎం మోసం చేశాడని మండిపడ్డారు. సీఎం, మంత్రులకు కో ఆర్డినేషన్ లేదన్నారు.

**కోతలు లేకుండా రైతుబంధు ఇవ్వాలి..**

ఎకరం లోపు భూమి ఉన్న కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి కూలీకి ఎలాంటి కోతలు లేకుండా రైతు బంధు ఇవ్వాలని.. తిండి పెట్టె రైతులకు తొండి చేసి రైతుబంధును ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను, లీడర్లను నిలదీయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కరోనా వచ్చినా కేసీఆర్ రైతుబంధు ఆపలేదన్నారు. రూ.75వేల కోట్ల రైతుబంధు కేసీఆర్ ఇచ్చారన్నారు. సీఎం మెదక్ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఏడుపాయల అమ్మవారి అమ్మవారి దగ్గర ముక్కు నెలకు రాసి ప్రయాచిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ క్షమించమని అడుగాలని.. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పిండని విమర్శించారు. మెదక్ జిల్లాలో ఏ ఊరుకైనా వెళ్లి రుణమాఫీ అయిందా? అని వెళ్లి అడుగుదామని.. రుణమాఫీ అయితే నేను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఇవ్వకుంటే నువ్వు రాస్తావా? అంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు.

**ఏం ముఖం పెట్టుకొని మెదక్‌కు వస్తున్నవ్..**

ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదకు వస్తున్నారని సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు నిలదీశారు. 2లక్షలపైన ఎక్కువ రుణం ఉన్నవారు డబ్బులు కడితే ఇస్తానని చెప్పి మోసం చేశాడని.. మెదక్ జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు రైతులు, ఏడాది పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధాన్యం కొనడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకున్నారని.. వడ్లు కొనడంలో చేతగాని ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇంకా డబ్బులు పడలేదన్నారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 30లోపు ఇందిరమ్మ అర్హుల ఎంపిక

కట్టాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు.ప్రజాపాలనలో 1 కోటి ఐదు లక్షల అప్లికేషన్ వస్తే ఇళ్ల కోసంమే ఎనభై లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని పొంగులేటి పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుదాడి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కండిషన్లు ఏమీ లేవని... పేదవాడై అర్హత ఉంటే ఇస్తామన్నారు. నాలుగు విడతల్లో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు.ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి... వారి ఇంటి వద్దకు వెళ్తున్నారు. సర్వేకు ఒక రోజు ముందే దరఖాస్తుదారుడికి సమాచారం ఇస్తున్నారు. ప్రతి దరఖాస్తును క్లుప్తంగా పరిశీలించి... వివరాలను సేకరిస్తున్నారు. అయితే కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని అధిగమిస్తూ అధికారులు సర్వే చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80,54,554 దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను ఏర్పాటు చేశారు. ఒక సర్వేయర్ రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని టార్గెట్‌గా పెట్టారు. సర్కార్ లక్ష్యానికి అనుగుణంగా... అధికారులు పని చేస్తున్నారు. మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరు పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది. అయితే ఈనెలాఖారులోపు సర్వే పూర్తి కాకపోతే... జనవరి మొదటి వారంలోపైనా పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. సర్వేలో భాగంగా... దరఖాస్తుదాడి ఫొటోతో పాటు ఖాళీ స్థలం, ప్రస్తుతం ఉంటున్న ఇంటి చిత్రాలను కూడా యాప్లో అప్ లోడ్ చేస్తున్నారు.

## సహనం కోల్పోయాను నేను మాట్లాడింది పొరపాటే

సిపి పివీ ఆనంద్

**హైదరాబాద్ :**

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, నేషనల్ మీడియాకు క్షమాపణలు చెప్పారు తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలియజేశారు. సంధ్య థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలియజేస్తూ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రెస్‌మీట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. సంధ్య థియేటర్‌లో ఏం జరిగిందో తెలియజేస్తూ అక్కడి వీడియోలను విడుదల చేశారు. ఈ క్రమంలో మీడియా ఆనంద్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా, నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సీపీ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# టాలీవుడ్ వర్సెస్ సర్కార్..!

**సంధ్య థియేటర్ తొక్కిసలాట పెద్ద దుమారాన్నే రేపుతోంది. అల్లు అర్జున్ అరెస్ట్, అనంతరం పరిణామాలు టాలీవుడ్ వర్సెస్ ప్రభుత్వం అన్నట్లు మారుతున్నాయి. అయితే గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. దక్షిణ భారతదేశంలో సినీ పరిశ్రమకు రాజకీయాలకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చి చక్రం తిప్పిన వారు ఎందరో ఉన్నారు.**




ఎంజీఆర్, ఎన్టీఆర్, జయ లలిత సీఎంలు అయితే... చిరంజీవి, బాలకృష్ణ, పవన్ కల్యాణ్, రోజా, ఉదయ నిధి స్టాలిన్.... ఇలా ఎంతో మంది కీలక పదవులు నిర్వర్తించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు కొని ఇప్పటి తెలుగు రాష్ట్రాల వరకూ సినీపరిశ్రమ, రాజకీయ నేతల మధ్య పెద్ద యుద్ధాలే జరిగాయి. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు సూపర్ స్టార్ కృష్ణతో ఆయనకు రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఇటీవల పరిస్థితులు చూస్తుంటే సినీ పరిశ్రమ సైతం రాజకీయ పార్టీలకనుగుణంగా మద్దతు పలుకుతున్నాయని తెలుస్తోంది.సినీ పెద్దలు టీడీపీకి మద్దతుగా ఉండేవారు. ఇప్పటికీ కొందరు బహిరంగంగానే తమ మద్దతు తెలుపుతుంటారు.
ఎన్టీఆర్ సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఆరు నెలల్లో సీఎం కావడంతో... ఆయనకు దగ్గరి వారంతా టీడీపీగా మద్దతుగా ఉండేవారు. ఎన్టీఆర్ అనంతరం పార్టీ చంద్రబాబు చేతుల్లోకి వచ్చిన తర్వాత కూడా... సినీ పెద్దల మద్దతు కొనసాగింది. నేటికీ ఆ సంబంధాలను చంద్రబాబు కొనసాగిస్తుంటారు. అయితే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమ రాజకీయ పార్టీల వారీగా విడిపోయింది. టీడీపీ, వైసీపీ, జనసేనకు మద్దతుగా విడిపోయారు. ఎక్కువ మంది టీడీపీకి మద్దతుగా ఉన్నా.. బయటపడేవారు కాదు. అయితే టీడీపీ ఏపీకి షిఫ్ట్ అవ్వడంతో... తెలంగాణలో ఎవరికి మద్దతుగా ఉండాలనే డైలమా సినీ పెద్దల్లో ఉండేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం చేపట్టడంతో తెలంగాణలో బీఆర్ఎస్ మద్దతుగా సినీ పరిశ్రమ ఉండేదని బహిరంగ రహస్యం. సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సినీ ప్రముఖుల మద్దతు ఉంటుందనేది వాస్తవంమెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లో అంతగా రాణించలేకపోవడం పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడం చకచకా జరిగిపోయాయి. ఈ పరిస్థితులను పరిశీలించిన పవన్ కల్యాణ్... రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. జనసేన పేరిట పార్టీ పెట్టారు. దీంతో మెగాఫ్యాన్స్ మద్దతు పవన్ పార్టీకి చేరింది. సినీ పరిశ్రమలో చిరంజీవి మద్దతుదారుల్లో కొందరు జనసేనకు మద్దతుగా నిలిచారు. ఇదంతా బాగానే ఉన్నా... 2019 ఎన్నికల్లో వైసీపీ విజయంతో సీన్ రివర్స్ అయ్యింది. ఏపీలో పవన్ కల్యాణ్ అడ్డుకునేందుకు వైసీపీ విశ్వప్రయత్నాలు చేసింది. పవన్ కల్యాణ్ సినిమాలను అడ్డుకునేందుకు టికెట్ రేట్లను భారీగా తగ్గించారనే విమర్శలు వచ్చాయి. సామాన్యుడికి అందుబాటులో టికెట్ ధరలు పేరిట చట్టాలు చేసి...థియేటర్ల వద్ద అధికారులను పహారా పెట్టిన పరిస్థితులు సైతం చూశాం. సినీ పరిశ్రమ నుంచే కొందరిని రంగంలోకి దింపి పవన్ కల్యాణ్ పై ముప్పేట దాడి చేయించేవారు. పవన్ కల్యాణ్ కూటమితో జతకట్టడంతో...సినీ పరిశ్రమ నుంచి ఆయనకు మరింత మద్దతు పెరిగిందనే చెప్పాలి. టికెట్ల ధరలు తగ్గించడంపై అప్పట్లో సంచలనం అయ్యింది. పవన్ కల్యాణ్ లక్ష్యంగా వైఎస్ జగన్ ఈ విధంగా చేశారని సినీ పెద్దలు బహిరంగంగానే విమర్శించారు. వైఎస్ జగన్ పవన్ ను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారనేది బహిరంగ రహస్యం.ఇక తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఓడిపోవడం... కాంగ్రెస్ అధికారంలో రావడం జరిగిపోయాయి.
ఇన్నాళ్లు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్న సినీ ప్రముఖులు... కాంగ్రెస్ కు అంత తొందరగా షిఫ్ట్ అవ్వలేదనే చెప్పుకోవాలి. సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేత, నాగార్జున కుటుంబంపై మంత్రి కొండా సురేఖ వివాదాస్పద కామెంట్స్... కాంగ్రెస్ ప్రభుత్వంపై టాలీవుడ్ కి ఆగ్రహం తెప్పించాయనే చెప్పాలి. ఇక తాజాగా అల్లు అర్జున్ వివాదంతో తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ కి మధ్య మరింత గ్యాప్ పెంచాయి. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై సీరియస్ అయిన తెలంగాణ ప్రభుత్వం...అల్లు అర్జున్ పై చర్యలు తీసుకుంది. అరెస్టు వరకు వెళ్లడం, హైకోర్టు బెయిల్ తో అల్లు అర్జున్ బయటపడడం జరిగాయి. తాజాగా ఈ వివాదాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి అగ్నికి మరింత ఆజ్యం పోయారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శలపై స్పందించిన అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తన తప్పులేదని చెప్పుకున్నారు.నంది అవార్డుల తరహాలో తెలంగాణలో గద్దర్ అవార్డులు ప్రకటిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఈ అంశంపై సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదు. మధ్యలో ఒకసారి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై అసహనం వ్యక్తం చేశారు. చిరంజీవి స్పందించినప్పటికీ విషయం ముందుకు వెళ్లలేదు. మంత్రి కొండా సురేఖ వివాదంలో సినీ పరిశ్రమ మొత్తం ఏకమవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి కాస్త ఇబ్బందిగా మారింది. దీంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ ఇరుకున పెట్టేందుకు మరో అంశం దొరికింది. ఈ క్రమంలో పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ లో అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డి పేరు మర్చిపోవడం, కేటీఆర్ ఈ విషయాన్ని మీడియా ముందు పదేపదే ప్రస్తావించడం ఇలా...అనేక కారణాలు టాలీవుడ్ లో పెద్ద దుమారాన్నే రేపాయి. సంధ్య థియేటర్ తొక్కిసలాట నేపథ్యంలో ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రభావం సంక్రాంతి రానున్న భారీ బడ్జెట్ సినిమాలపై పడనుంది. టాలీవుడ్, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య ఏర్పడిన గ్యాప్ ను తగ్గించేందుకు సినీ పెద్దలు చొరవ చూపుతారా? ఈ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో వేచిచూడాలి.

# బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి

## రామ్ మాధవ్ కా.. కిషన్ రెడ్డికా..!



**✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 23 :**

బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఇద్దరి పేర్లను పరిగణలోకి తీసుకుంది బిజెపి హై కమాండ్. దీనితో తెలుగు నేతలకు మరో అరుదైన చాన్స్. దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.అయితే ఏపీకి చెందిన నేతకు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. బిజెపి జాతీయ అధ్యక్షుడు మారనున్నారు. ప్రస్తుతం జేపీ నడ్డా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది ఆయన మార్పు అనివార్యంగా తెలుస్తోంది. కొత్త అధ్యక్షుడిని నియమించుకోవాల్సిన అవసరం ఉంది.
మరోసారి జెపి నడ్డాకు అవకాశం ఇచ్చే ఛాన్స్ లేదని తెలుస్తోంది. ఈ తరుణంలో రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ప్రముఖంగా శివరాజ్ సింగ్ చౌహన్ పేరు వినిపించింది. అయితే ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు పార్టీ పగ్గాలు అప్పగిస్తారని తెలుస్తోంది. బిజెపి దక్షిణాది రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో కీలకమైన స్థానాలను దక్షిణాది రాష్ట్రాల నుంచి గెలుపొందాలని ప్లాన్ చేస్తోంది. ఈ తరుణంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన నేతలకు జాతీయ పగ్గాలు అప్పగించాలనిభావిస్తోంది. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనుంది. అయితే ఇద్దరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఆ ఇద్దరూ ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న నేతలు కావడం గమనార్హం. తెలంగాణ నుంచి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని ఢిల్లీ అగ్రనేతలు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఆర్ఎన్ఎస్ నుంచి వచ్చిన వ్యక్తి కిషన్ రెడ్డి. బిజెపి భావజాలం ఉన్న నేత కూడా. ప్రధాని నరేంద్ర మోడీ సమకాలీకుడు. అయితే నరేంద్ర మోడీ మాత్రం గుజరాత్ కు మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ఏకంగా ఈ దేశానికి ప్రధానమంత్రిగా మూడుసార్లు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డిని మార్చుతారని ప్రచారం నడుస్తోంది.
ఆయన పేరును పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే ఏపీకి చెందిన రామ్ మాధవ్ కు ఛాన్స అని తెలుస్తోంది. ఆర్ఎస్ఎస్ లో జాతీయస్థాయిలో కీలక బాధ్యతలుచేపట్టిన రామ్ మాధవ్ 2014లో బిజెపిలో చేరారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు.
ఈయన తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందినవారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. మైసూర్ యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రంలో పీజీ చేశారు. 1981 లో ఆర్ఎస్ఎస్ లో చేరారు రామ్. మాధవ్, సమర్ధవంతంగా తన సేవలు అందించగలిగారు. గత కొద్దిరోజులుగా బిజెపిలో యాక్టివ్ రోల్ ప్లే చేస్తున్నారు. ఏపీలో టీడీపీతో బిజెపి పొత్తు కుదర్చడంలో రామ్ మాధవ్ పాత్ర కీలకమని వార్తలు వచ్చాయి. 2014లో బిజెపి. జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు రామ్ మాధవ్ ఆయనకు బిజెపి జాతీయ పగ్గాలు ఇవ్వాలని ఆర్ఎస్ఎన్ సిఫారసు చేసినట్లు సమాచారం. అటు బిజెపి అగ్ర నేతలు సైతం దీనికి సమ్మతించినట్లు ప్రచారం నడుస్తోంది. వచ్చే ఏడాదిలో జాతీయ అధ్యక్షుడు నియామకం ఉన్న నేపథ్యంలో... రామ్ మాధవ్ పేరు ఖరారు చేస్తారని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.



## ట్రంప్ ప్రమాణానికి జిన్ పింగ్

**✍ జయభేరి, బీజింగ్, డిసెంబర్ 23:**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరిగాయి. అదే రోజు అర్ధరాత్రికి ఫలితాలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ ఘన విజయం సాధించారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న కమలా హారిస్ ఆశలు ఆవిరయ్యారు. ట్రంప్ విజయంతో చాలా మంది అంచనాలు తారుమారయ్యాయి. ఇదిలా ఉంటే.. ట్రంప్ 47వ అధ్యక్షుడిగా 2025, జనవరి 20న వైట్‌హౌస్‌లో అడుగు పెట్టనున్నారు. ఈమేరకు అధికార మార్పిడికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ట్రంప్ కూడా కొత్తమంత్రులు, ఇతర అధికారులను ఎంపిక చేస్తున్నారు. ఇక అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి రావాలని ట్రంప్ ఆహ్వానాలు పంపుతన్నారు. ఈ క్రమంలో శత్రు దేశమైన చైనాకు కూడా ఆహ్వానం పంపించారు. ఈమేరకు జిన్ పింగ్‌ను ట్రంప్ ఆహ్వానించారు. అయితే దీనిని అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ధ్రువీకరించలేదు. అమెరికా, చైనా మధ్య సత్సంబంధాలు లేవు. ఆధిపత్యం కోసం ఇరు దేశాలు పోటీ పడుతున్నాయి. తాను అధికారంలోకి వచ్చాక చైనా దిగుమతులపై సుంకాలు ఎంచుతామని ప్రకటించారు. ఇక ప్రమాణం చేసిన తొలి రోజే 25 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. ఇందులో అక్రమ వలసదారుల తరలింపు కూడా ఒకటి. ఇలాంటి పరిస్థితిలో తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ట్రంప్ వివిధ దేశాలకు ఆహ్వానం పంపుతున్నాడు. ఈ క్రమంలో శత్రు దేశమైన చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌కు కూడా ఆహ్వానం పంపించారు. చైనా రాయబార కార్యాలయం ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. ట్రంప్ మాట్లాడుతూ.. 'చైనాతో మాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. మేము అధ్యక్షుడు జితో కొన్ని విషయాలు మాట్లాడుతున్నాము, చర్చిస్తున్నాము అని పేర్కొన్నారు.

# ప్రణాళిక ప్రకారమే అంబేద్కర్ పై వాక్యాలు

- అమీత్ షా భారత ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాల్సిందే
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, తూంకుంట :**



రాజ్యంగంపై దాడి చేయడంలో భాగంగానే కేంద్ర హోం మంత్రి అమీత్ షా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై ఉద్దేశ్యపూర్వకంగానే కించపరిచే విధంగా వాక్యానించాడని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం నాడు తూంకుంటలోని జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ.. పార్లమెంటు సాక్షిగా ఒక బాధ్యతయుతమైన పదవీలో ఉండి రాజ్యంగా బద్దంగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యక్తి రాజ్యంగం రచించిన మహనీయుడిని చట్టసభలో అవమానించడం సరైన విధానం కాదాని అన్నారు.ప్రపంచంలోని అనేక దేశాలు మేధావిగా పేర్కొంటుంటే మన దేశంలో సాక్షాత్తు హోం మంత్రే ఇలా అవమానించడం సిగ్గు మాలిన చర్య అన్నారు. ఈ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుండే ఓ వైపు రాజ్యంగంపై,మరో వైపు లౌకికవాదంపై,ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే పనిగా పెట్టుకుందని అన్నారు.నిండు సభలో అంబేద్కర్ ను అవమానించిన అమీత్ షా సభ్యత్వాన్ని రద్దు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్, మూడు చింతలపల్లి అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ, బి, బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ కుమార్ గౌడ్, తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల్ అధ్యక్షులు వై శంకర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దమ్మైగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామ రావు, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన భవన నిర్మాణానికి నా పూర్తి సహకారం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నరసింహనగర్ కాలనీలో ఉన్న మసీదు ఏ అలీ అబు తాలిబ్ యొక్క నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు అవసరమైన తోడ్పాటు అందిస్తూ మసీదు యొక్క నూతన భవన నిర్మాణానికి పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. ఏలాంటి ఆటంకాలు రాకుండా ఈ యొక్క మసీదు నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, ముస్లిం సోదరులు వాషింగ్ ఖాన్ ఇమామ్, ముస్తఫా మజాయిన్, హనీఫ్, ఎండి రిజ్వాన్, ఎండి జావీద్, ముజాహిద్ నవాజ్, కబీర్ భాయ్, సయ్యద్ సబేర్, అబ్దుల్ వాహీద్, నిసార్ అహ్మద్ గోర, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- జిహెచ్ఎంసి కమిషనర్ ఇల్లం బర్తిని కోరిన కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు. చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ఎస్ ఎన్ డి పి ద్వారా ట్రంక్ లైన్లు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఎక్కువ శాతం పేద ప్రజలు నివసించే ప్రాంతం కాబట్టి డివిజన్లో ఒక మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. బీరప్ప గడ్డ, మల్లికార్జున్ నగర్, చిలుక నగర్ గవర్నమెంట్ స్కూల్ ప్రాంతంలో ఆనంద నగర్, ఆదర్శనగర్ మొదలగు కాలనీలో సీసీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయని నూతన సిసి రోడ్లు కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. పైన ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరలో దశలవారీగా నిధులు సాంక్షన్ చేస్తానని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలం బర్తి హామీ ఇవ్వడం జరిగింది.

# రికమెండేషన్లకు గుడ్ బై

- టాలెంట్ ఉంటే చాలు ఉద్యోగం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 23 :**

రికమెండేషన్లకు తలొగ్గకుండా ప్రతిభ కలిగిన వారికే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా 71వేల మందికి నియామక పత్రాలు అందజేస్తున్నామని చెప్పారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్ లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని, దళారుల మాట విని మోసపోవద్దని సూచించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి.. ఇప్పటివరకు 10 రోజ్ గారి మేళాలు పూర్తయ్యాయని, ఇది 11వ మేళా అని చెప్పారు. ఈ కార్యక్రమంతో సుమారుగా 10లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలని, ఖాళీలు ఉండొద్దని ప్రధాని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేదని, కానీ ఇప్పుడు మాత్రం పూర్తి పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. కరోనా మహమ్మారితో చాలా దేశాలు ఆర్థికంగా ఎంతో నష్టపోయాయని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ప్రస్తుతం మన దేశంలో తయారవుతోన్న మొబైల్ ఫోన్లు అభివృద్ధి చెందిన దేశాలకు సైతం ఎగుమతి అవుతున్నాయన్నారు. దేశంలో 5జీ సేవలు రెట్టింపవుతున్నాయని, కానీ ఇప్పటికీ చాలా దేశాల్లో 5జీ లేదని చెప్పారు. అతి తక్కువ ఖర్చుతో నెట్ సేవలు అందిస్తోన్న దేశం మన దేశమని కొనియాడారు. మన దేశ యువత అతి తొందర్లోనే ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అంతకుముందు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై జరిగిన దాడిని కిషన్ రెడ్డి ఖండించారు. ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు అల్లు అర్జున్ నివాసంపై జరిగిన రాళ్ల దాడి ఘటన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతి, భద్రతల వైఫల్యాన్ని ఎత్తి చూపుతోంది. ఈ ఘటన పౌరుల భద్రత, శాంతి భద్రతలను రక్షించడంలో కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రతిబింబిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళాకారులను, సినీ పరిశ్రమను టార్గెట్ చేయడం ప్రమాదకరమైన ఆనవాయితీగా మారిందని విమర్శలు గుప్పించారు.

# రైల్వే వంతెన ఇండ్ల బాధితులకు న్యాయం చేస్తాం

- రైల్వే వంతెన ఇండ్ల బాధితులతో కీసర ఆర్డీవో, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జయభేరి, ఘట్కేసర్ :**



ఘట్కేసర్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో కీసర ఆర్డీవో సైదులు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య రైల్వే వంతంలో ఇల్లు కోల్పోయిన బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఎలాంటి అపోహలకు పోకుండా ఎవరి కలబొల్లి మాటలు నమ్మకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైల్వే వంతెనకు అవసరమైన ఇళ్లను కూల్చివేతలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఐదు డిమాండ్లలో అన్నిటిని న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు స్థలముంటే ఇందిరమ్మ పథకంలో ఐదు లక్షలు వచ్చేలా చూస్తామన్నారు. లేనివారికి 60 గజాల స్థలం ఇందిరమ్మ గృహాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ సభ్యులు మేడ్చల్ బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజస్థాన్ లో వైభవంగా పివి సింధు వివాహం!



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 23:**

బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు తాజాగా వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. పోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్త సాయితో ఆమె వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, ప్రత్యేక అతిథుల సమక్షం లో ఈ ఇద్దరూ రాత్రి 11.20 గంటలకు మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ సరస్సులో ఉన్న రఫల్స్ హోటల్ ఈ పెళ్లి వేడుక గ్రాండ్గా జరిగింది. ఇక మంగళవారం హైదరాబాద్‌లో రిసెప్షన్ జరగనుంది.ఆటలపై ఆసక్తి సింధు భర్త సాయి వెంకట దత్తా బ్యాడ్మింటన్ ఆడరు కానీ ఆయనకు ఆటలపై బాగానే ఆసక్తి ఉంది. మోటార్ స్పోర్ట్స్‌లో తనకు ప్రవేశం ఉంది. డర్ట్ బైకింగ్, మోటార్ ట్రెక్కింగ్‌లో తరచూ పాల్గొంటుంటారు. తన దగ్గర డజను సూపర్ బైక్‌స్‌తో పాటు కొన్ని స్పోర్ట్స్ కార్లూ ఉన్నాయి. తన తండ్రి గౌరెల్లి వెంకటేశ్వ రరావు ఇన్కమ్టాక్స్ డిపార్ట్మెంట్లో మాజీ అధికారి.ప్రస్తుతం సాయి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న ప్రోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థను ఆయనే నెల కొల్పారు.

# యదేచ్ఛగా 16 ఫీట్ల రోడ్డు కబ్జా చేసి ఇంటి నిర్మాణం

- అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అనుమతి లేని నిర్మాణం పై చర్యలు తీసుకోవడానికి జంకుతున్న అడ్డగూడర్ గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎంపీడీవో
- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన చిన్నం గణేష్

**జయభేరి, యాదాద్రి భువనగిరి :**



ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన చిన్నం గణేష్

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడర్ గ్రామపంచాయతీ పరిధిలోని చౌలరామారావు నుండి అడ్డగూడూరు వెళ్లే ప్రధాన రహదారిలో సబ్ స్టేషన్ దగ్గర సర్వేనెంబర్ 976 ఫ్లాట్ నెంబర్ 24 పార్ట్ 3లో 74 గజాలలో ఎలాంటి అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎంపీడీవోలకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అనుమతి లేని నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని చిన్నం గణేష్ అధికారులను ప్రశ్నించారు.. ఈ సందర్భంగా చిన్నం గణేష్ మాట్లాడుతూ.. గత నెల నవంబర్ 22వ తేదీన ఆ విషయమై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఆ నిర్మాణం పై అధికారులు పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి చర్యలు తీసుకోకపోవడంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎంపీడీవో విఫలమయ్యారని అన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా సెక్రెటరీ, ఎంపీడీవో ఏం జరిగితే మాకేంటి అనే చందంగా వ్యవహరిస్తుండడం గమనార్హం. ఏదో తూతూ మంత్రంగా ఇంటి నిర్మాణదారునికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇట్టి నిర్మాణం పై చర్యలు తీసుకోకపోతే మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కలెక్టరేట్లో అనుమతి లేని నిర్మాణం గురించి రెండవసారి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు చిన్నం గణేష్ తెలిపారు.

**గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎంపీడీవోకు ముడుపుల ముట్టినట్లున్నాయి..**

అడ్డగోడు గ్రామపంచాయతీ చవుల రామారావు రహదారిలో అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నారని పలుమార్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోవడంలేదని చిన్న గణేష్ అధికారులను ప్రశ్నించారు గ్రామపంచాయతీ ఆదాయానికి నష్టం వాటిల్ల విధంగా నిర్మాణాల చేపడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని అన్నారు.

**గ్రామపంచాయతీ సెక్రటరీ వివరణ**

గ్రామపంచాయతీ సెక్రటరీ వివరణ కోరగా అట్టి నిర్మాణంపై చర్యలు తీసుకోవడానికి వెళ్తే అధికార పార్టీ నాయకులు ఒత్తిడి చేసి అట్టి నిర్మాణపై చర్యలు తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్ తెలిపారు.






# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ కార్యలయంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు ఏడు మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. సోమవారం పోచారం మున్సిపల్ కార్యాలయంలో చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులు S. దినేష్ 39 వేలు, పూర్ణ చందర్ 12,500, మలన్ 27వేలు, హైమామావతి 60వేలు, రమేష్ గుప్తా 12,500, శ్రీధర్ 34,500, నానవత్ శంకర్ 21,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, నాయకులునర్రి కషయ్యా, అకిటి బల్ రెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, బైర ఐలయ్య, మీసాల రాజేష్, రామ కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా భవనంను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప ఏడవ వార్డులో అతి త్వరలో ప్రారంభం కానున్న డ్వాక్రా భవనం అదనపు అంతస్తు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. సోమవారం పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప ఏడవ వార్డులోని డ్వాక్రా భవనం అదనపు అంతస్తు సాధారణ నిధులు దాదాపు 15 లక్షల అంచన వ్యాయాం తో నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ.. అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచారం మాజీ ఉపసర్పంచ్ అకిటి బాల్రెడ్డి, రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ చైతన్య, సూపర్వైజర్ సుభాష్, గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ఆర్థిక సంస్కరణలో గాడిలో పెట్టిన నేత పీవీ

- అంతాయిపల్లిలో స్వర్గీయ పీవీ నరసింహారావు 20వ వర్ధంతి
- పీవీకి నివాళులు అర్పించిన పలువురు నేతలు



**జయభేరి, డిసెంబర్ 23:**

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి , భారత రత్న పీవీ నరసింహారావు 20వ వర్ధంతినీ మేడ్చల్ జిల్లా అంతాయి పల్లి లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ ఆర్థిక సంస్కరణలను గాడిలో పెట్టిన నేత పీవీ నరసింహారావు అని అన్నారు.అదేవిధంగా దేశ ప్రధానిగా ప్రజలకు అందించిన సేవలు మరువలేనివి అన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,మూడుచింతల పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఉమ్మడి శామీర్ పేట్ మండల మాజీ జడ్పీటిసి పోలోమొల్ల బాలేశ్ , మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ,బి బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ కుమార్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి , శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస్కీ శంకర్ గౌడ్ , మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి , గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు రామారావు, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఘట్కేసర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేష్ ,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత , దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ పడాల యాదగిరి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఎ బ్లాక్ అధ్యక్షులు పానుగంటి మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ , కాంటెస్టెడ్ కౌన్సిలర్ తూంకుంట జగదీశ్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్ , వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు గురిజాల బాబు , వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలకుర్తి బాను చందర్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి భరత్ ,తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీపై బిజెపి నిరసన

- కలెక్టరేట్ కు ఘట్కేసర్ నుండి ట్రాక్టర్ పై బిజెపి నాయకులు

**జయభేరి, డిసెంబర్ 23:**

ఘట్కేసర్ మండలంలో అర్హులైన 1200 మంది రైతులు ఉన్నప్పటికీ కనీసం పది మందికి రుణమాఫీ కాకపోవడం విడ్డూరంగా ఉందని బిజెపి నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు,జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా కలెక్టరేట్ ముందు తమ నిరసన తెలిపారు,దాదాపు 27 కిలో మీటర్లు భారతీయ జనతా పార్టీ నాయకులు ట్రాక్టర్ పై బయలుదేరి జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్నారు,రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలని , లేని పక్షంలో తమ ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని బీజేపీ నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే లో జాతీయ గణిత దినోత్సవం




**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 23 :**

మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల వర్గల్ లొ నేడు జాతీయ గణిత దినోత్సవం వైభవంగా నిర్వహించారు. కళాశాల లో గణిత శాస్త్ర అధ్యాపకులు విద్యార్థులకి గణిత శాస్త్ర ప్రాముఖ్యం గూర్చి విద్యార్థుల చేత చర్చింప చేశారు.ఈ చర్చలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇందుకుగాను కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ గడ్డం భాస్కర్ రావు దైనందిన కార్యకలాపాలలో గణితం ప్రతి అంశంలో మానవ జీవితంతో ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు మరియు వివిధ శాఖల అధ్యాపకులు విద్యార్థులు చక్కగా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టైబెల్టులు అందజేత



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 23 :**

గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు, ఇంగ్లీష్ల్యాబ్ మెటీరియల్, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కిష్టారెడ్డి, పాఠశాల అధ్యాపకుడు, లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ, మానవ సేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బుక్స్, బుక్స్ మెటీరియల్ అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బూరుగుపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, టై బెల్టులు మరియు బుక్ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, టీచర్లు శ్రీనివాస్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రఫీఖ్, కవిత, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం




**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 23 :**

గజ్వేల్ లో సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం చేసి లయన్స్ క్లబ్ మెమోంటో అందజేశారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, ఎండా వాన చలికి తట్టుకొని కష్టపడి పంటను పండిస్తూ మనకు అందిస్తున్న రైతులకు అందరం రుణపడి ఉండాలని, జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు రైతులను సన్మానించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ దొంతుల సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలు.. చెరువులను కాపాడాలి

- జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలను అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం
- జంట కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి -రచ్చ కిషన్ సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలని మరియు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే. నెం=63/1, దేవేందర్ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనుకాల 1000, గజాల స్థలంలో భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు, డబల్ బెడ్ రూమ్ దగ్గర అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని. సర్వే.నెం=63/2638, గౌతమ్ నగర్ కాలనీలో భూకబ్జాదారులు ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అనేకమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చూసి చూడనట్టు వదిలివేయడంతో ప్రభుత్వ భూమి అన్యాకాంతం అవుతుంది కావున భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని. బోడుప్పల్, పిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ సెల్లార్లు, అక్రమ షెడ్లు, వక్స్ బోర్డ్, అదనపు ఫ్లోర్లో, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నావని ఈ విషయాన్ని అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగినది.

అయినా కార్పొరేషన్ అధికారులు చూసి చూడనట్లు వదిలి వేయడంతో అక్రమ నిర్మాణాల్లో జోరుగా జరుగుతున్నాయి. దీనివలన మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. కావున ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినాము. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



**జయభేరి, డిసెంబర్ 23:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులు సూచించారు. బొమ్మరాసిపేట్ గ్రామంలో శామీర్ పేట్ కెనరా బ్యాంకు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో వ్యవసాయ ఋణాల మరియు పనిముట్ల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శామీర్ పేట మండల అధికారి రవి కుమార్ , వ్యవసాయ అధికారి రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ, కాలానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లీడ్ బ్యాంక్ అధికారులు లక్ష్మీకాంత్ రెడ్డి మరియు సతీష్, మరియు శామీర్ పెట్ కెనరా బ్యాంక్ మేనేజర్ సాగర్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన ఉన్న ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇక కేంద్ర ప్రభుత్వ పథకాలైన సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు అనుకోని దుర్ఘటన దుర్మరణం, వైకల్యం కలిగినా బీమా పథకాలు వారి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. జీవిత బీమా అనేది ప్రతి ఒక్కరూ తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా మరణం సంభవించినప్పుడు వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో చేరిన వ్యక్తి మరణించిన లేక శాశ్వత వైకల్యం పొందిన 2 లక్షల వరకు పొందవచ్చు అన్నారు. పాక్షిక అంగవైకల్యానికి లక్ష రూపాయల బీమా పరిహారం వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఆన్ లైన్ మోసాలు, పెట్టుబడులను ఆకర్షితులు కాకుండా బ్యాంకుల ద్వారా ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీమా పథకాలు కుటుంబానికి భరోసాగా నిలుస్తాయి అన్నారు. ఆడపిల్లల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా లబ్ధి పొందాలన్నారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట సి ఎఫ్ ల్ కౌన్సిలర్ జ్యోతి, సౌందర్య, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ చార్జీల బాదుడు పై వైస్సార్సీపీ పోరుబాట



**జయభేరి, అనకాపల్లి:**

అనకాపల్లి జిల్లా వై.సి.పి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కరెంట్ చార్జీల బాదుడు పై వై.ఎస్.ఆర్.సి.పి పోరుబాటకు దిగింది. వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కార్ పై నిరసన వ్యక్తం చేస్తూ పోస్టర్ విడుదల చేసే కార్యక్రమంను మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా పోస్టర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు డిసెంబర్ 27 న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గా కేంద్రాల్లో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్దకు ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి మరియు కరెంట్ చార్జీలు తగ్గించ వలసింది గా ఎలక్ట్రికల్ అధికారులను కలిసి వినతిపత్రం అందజెయవలసిందిగా అన్నారు. పార్టీ ఎంపీపీ లకు, జడ్పీటీసీ లకు, వైస్ ఎంపీపీ ల కు, సర్పంచ్ లకు, ఎంపీటీసీ లకు, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందరూ కలిసి కట్టుగా వెళ్లి కార్యక్రమంను జయప్రదం చెయ్యాలని పార్టీ శ్రేణులుకు పిలుపునిచ్చారు.



## టీజీసీటీఏ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా డాక్టర్ భవాని

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 23 :**

తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ కాలేజీ టీచర్ల అసోసియేషన్ (టీజీసీటీఏ) నాల్గవ సాధారణ ఎన్నికలు 20242026 గాను ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ నందు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుండి విచ్చేసిన అధ్యాపకుల ద్వారా జరిగిన ఎన్నికలలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో భౌతిక శాస్త్ర విభాగాధిపతి గా మరియు యన్ సీసీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కెప్టెన్ డాక్టర్ మచ్చ భవాని రాష్ట్ర మహిళా కార్యదర్శిగా రెండవ సారి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించిన టీజీసీటీఏ మిత్రులకి అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మరియు విద్యార్థుల భవితవ్యానికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిక్కత్ అంజుం, కళాశాల బృందం డాక్టర్ భవాని నీ అభినందించారు.

## మున్సిపల్ కమిషనర్ ను బదిలీ చేయాలి

- తిరుపతి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి
- ఫిర్యాదుదారుల పట్ల కమిషనర్ తీరు సరైంది కాదు



**జయభేరి, వరంగల్, డిసెంబర్ 23 :**

వరంగల్ గ్రేటర్ మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే వాటి పైన విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదు దారుల పట్ల పరోక్షంగా (హెచ్చరికలు) బెదిరింపులకు పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ను బదిలీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. గ్రేటర్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వాటిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు గ్రీవెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా చర్యలు తీసుకోని అధికారులపై స్పందించని కమిషనర్, అనుమతి లేని భవనాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు ఇస్తుంటే ఇచ్చే వారి యొక్క భవన అనుమతి పత్రాలు చూపెట్టాలని, వారి అనుమతి పత్రాలను చూపెట్టాకే అవి సరిగ్గా లేకుంటే వారి మీద, చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం సరైనది కాదని, ప్రభుత్వ ఆదాయానికి గండి పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరితే, కమిషనర్ మాత్రం ఫిర్యాదు చేసేవారి మీద ఆవేశం వెలగక్కడం సరింది కాదని, భారత పౌరులుగా ప్రజా సంఘాల నాయకులు, సమాజంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేస్తుంటే ఫిర్యాదు చేయడమే సరైనది కాదనే విధంగా వ్యవహరించడం కమిషనర్ తీరు బాగాలేదని, కమీషనర్ ను వెంటనే బదిలీ చేయాలని, దీనిపై ఉన్నత అధికారులకు, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తిరుపతి తెలిపారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి గా బండి రజనీ !?

- ఉన్నత విద్యావంతుడైనా ఉద్యమకారుడిని కోరుకుంటున్న విద్యావంతులు, ఉద్యమకారులు
- ఉద్యోగిగా విద్యార్థులలో ఉద్యమ స్ఫూర్తిని నింపి ఉద్యమంలో పాల్గొనేలాచేశారు
- వరంగల్ లో ఉద్యమం ఉపందుకోవడంలో రజనీ పాత్ర కీలకం
- విద్యావంతులను, ప్రజలను ఒక్కతాటిపైకి తేవడంలో ముఖ్య పాత్ర పోషించాడు
- క్రమశిక్షణ కల్గిన కార్యకర్త నుండి నాయకుడిగా ఎదిగిన బండి
- ఏలాంటి పదవులు ఆశించకుండా పార్టీలు మారకుండా ఉన్న స్వార్థంలేని క్రమశిక్షణ కల్గిన నాయకుడు





**జయభేరి, హన్మకొండ డిసెంబర్ 23:**

బండి రజని రాజకీయ ప్రస్థానం.. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటైన 2001లో బైరాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాజకీయ ఆరంగిట్రం చేసిన బండి రజనీ కుమార్ అంచలంచలుగా ఎదుగుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ రాష్ట్ర సమితి కార్యదర్శిగా, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా, టి జి ఏ తెలంగాణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ కి రాష్ట్ర కార్యదర్శిగా వివిధ పదవులలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో అహర్నిశలు కృషి చేస్తూ ఉద్యమంలో ముందుండేవాడు. అప్పటినుంచి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ కార్యకలాపాలలో అన్ని విధాలుగా పాల్గొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతుడైనాడు. విద్యార్థిగా ఉన్నత విద్యావంతుడుగా మొగలైన రజనీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్త నుండి నాయకుడిగా ఎదిగినాడు. ఉద్యమంలో కొనసాగుతున్న సమయంలో విద్యార్థులను విద్యావంతులను ప్రజలను చైతన్యం చేసి ఉద్యమం ముందుకు తీసుకువెళ్లడంలో క్రియాశీలంగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడిన తర్వాత వచ్చిన ఎన్నికలలో స్థానిక సంస్థల ఎన్నికలు కావచ్చు, సాధారణ ఎన్నికలు కావచ్చు, ఉప ఎన్నికలు కావచ్చు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎమ్మెల్యేలు ఎంపీ ఎమ్మెల్సీ ఎన్నికలు ఏవైనా పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేసి గెలిపించడంలో ముఖ్య భూమిక పోషించడం జరిగింది. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకుడిగా పార్టీ అప్పగించిన పనిని, బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తించి తన కర్తవ్యాన్ని నిరూపించుకోవడంలో బండి ముందుండేవాడు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా పార్టీ కార్యక్రమాలైనా సకలజనుల సమ్మె, సాగర హారం, మిలియన్ మార్చ్ వంటావార్పు లాంటి కార్యక్రమాలతో గ్రామ గ్రామాన తిరుగుతూ విద్యార్థులను ప్రజలను చైతన్య వంతులను చేసి ఉద్యమంలో పాల్గొనడంతో పాటుగా పార్టీ కార్యక్రమాలు విజయవంతమై ఉద్యమం విజయవంతం చేయడంలో క్రియాశీలంగా పనిచేశారు.ఈ కార్యక్రమాలలో క్రియాశీలంగా పనిచేయడం వల్లనే వరంగల్ జిల్లాలో ఉద్యమం ఊపందుకున్నదనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 2016 లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించబడినారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులకు కాకుండా ఉద్యమానికి సహకరించిన వారికి ఎక్కువ లబ్ధి జరిగిందని అయినను అయినను పార్టీకి సేవ చేస్తూనే ఉన్నాడని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కెసిఆర్ బాటలోనే నడిచిన ఉద్యమకారుడిగా బండి రజనీకుమారికి జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. అధికారం ఉన్నప్పుడు అధికారం అనుభవించడానికి వచ్చే గాలి బుడగ లాంటి నాయకులు ఎంతోమంది వచ్చి వెళుతుంటారు. కానీ నిజమైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్త ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కోసం పనిచేసే నాయకుడిగా సౌమ్యుడిగా బండి రజనీకుమారికి నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉంది. అన్ని విధాల అర్హతలు కలిగిన ఉన్నత విద్యావంతుడైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకుడిగా గుర్తింపు ఉన్న బండి రజనీకుమారికి వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తే పార్టీ నియోజకవర్గంలో ముందు ఉండడమే కాకుండా గెలుపుకు ఎంతో ఉపయోగపడుతుందని టిఆర్ఎస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు కోరుకుంటున్నారు. బండి న్యాయకత్వాన్ని బలపరిచి ఆయన వెంట నడవడానికి సిద్ధంగా బండి సైన్యం ముందుంది.



## మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన నాగుర్ల వెంకన్న

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 23:**

సోమవారం హనుమకొండ జిల్లాకు విచ్చేసిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.

## సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సినీ హీరో చందు నాయక్ నియామకం



**జయభేరి, దేవరకొండ :**

సేవాలాల్ బంజారా సంఘం పదవ వార్షికోత్సవ మహాసభ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవనం బాగ్ లింగంపల్లిలో నిర్వహించడం జరిగింది. ఈ సభ వేదికలో సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం చందు నాయక్ కి సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాకు ఇంత బాధ్యతను అప్పగించిన సేవలల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ కి, సేవాలాల్ బంజారా సంఘం ముఖ్య నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. జాతి కోసం జాతి అభివృద్ధి కోసం హక్కుల కోసం సంఘం నిర్ణయం మేరకు పనిచేస్తానని ఉద్యమ పిడికిలి బిగించి పోరాడుతానని ఇందులో ఎటువంటి భయము గాని పక్షపాతం గాని లేకుండా నీతి నిజాయితీతో పని చేస్తానని వాగ్దానం చేస్తున్నాను అని అన్నారు. నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి, నా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ నాతో పాటు వచ్చిన బంధుమిత్రులకు నేను శిరసు వంచి నమస్కరిస్తున్నాను అని అన్నారు. సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా నియామకం అవడంతో కుటుంబ సభ్యులు పండుగ వాతావరణంగా సభ మారింది. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు గాంధీ నాయక్ డాక్టర్ రాజ నాయక్, మహిళా అధ్యక్షురాలు సక్రి బాయ్ ప్రసాద్ నాయక్, తదితరులు సేవలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమిలో రోజ్ గార్ 14వ ఎడిషన్

- ఎంపికైన 400 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత
- యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం - బండి సంజయ్




**జయభేరి, డిసెంబర్ 23:**

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం హకీంపేట్ లోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (ఎన్ఐఎస్ఎ)లో రోజ్‌గార్ మేళా 14వ ఎడిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సుమారు 400 మంది ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అంతకు ముందు దేశవ్యాప్తంగా 45 ప్రదేశాలలో జరిగిన 14వ రోజ్‌గార్ మేళాలో ఎంపికైన అభ్యర్థులను ఉద్దేశించి ఆన్‌లైన్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంతో మేళా ప్రారంభమైంది.
ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రోజ్‌గార్ మేళా కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా సుమారు 7.76 లక్షల మంది యువతకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ఉద్యోగాలు కల్పించామన్నారు. సమానమైన అభివృద్ధిని పెంపొందించడానికి, యువ భారతీయులకు అవకాశాలను కల్పించడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతను ఈ అద్భుతమైన విజయం ప్రతిబింబిస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో నిసా డైరెక్టర్ పిఎస్ కె.సునీల్ ఇమాన్యుయల్, నిసా డిప్యూటి డైరెక్టర్ డిఐజి ఎస్ శ్రీనివాస్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తమకు న్యాయం చేయాలనీ అధికారులను వేడుకున్న తొగరి ధనలక్ష్మి

- జెట్టి సదానందం పైన చర్య తీసుకోని తనకు న్యాయం చేయమని వేడుకోలు




**జయభేరి, కమలాపూర్, డిసెంబర్ 23:**

హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండల పరిధిలో కానిపర్తి గ్రామంలోని తన అత్తను బెదిరింపులకు గురి చేసి తన కుటుంబానికి నష్టం తలపెట్టి భయ బ్రాంతులకు గురి చేస్తున్న జెట్టి సదానందం అనే వ్యక్తి పై చర్యలు తీసుకోని అధికారులు తనకు న్యాయం చెయ్యాలని తోగరి ధనలక్షి వేడుకుంటుంది. కానిపర్తి గ్రామంలోని తోగరి లక్ష్మి కి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. అయితే కుమారుడు పురుషోత్తం అనే వ్యక్తి కరోనా సోకి వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రి లో చనిపోయాడని గ్రామస్తులు తెలియజేశారు.
ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తోగరి ధనలక్షి మాట్లాడుతూ తన అత్త అయిన తోగరి లక్ష్మి ని తన భర్త పోరుషోత్తం చనిపోయాక రెండు నెలలకు నిద్రకి తీసుకుని వెళ్తామని తన ఆడబిడ్డ భర్త జెట్టి సదానందం, కానిపర్తి గ్రామ పెద్ద మనుషులతో మాట్లాడి మళ్ళీ తీసుకోని వస్తానని చెప్పి ఇంటికి తీసుకోని వెళ్లి తిరిగి ఇక్కడికి రానివ్వకుండా తన అత్త అయిన లక్ష్మి ని భయ బ్రాంతులకు గురి చేసి తన అత్త పేరు మీద ఉన్న మూడు ఎకరాల భూమిని వాళ్ళ పేరు మీద (గిఫ్ట్ డీడ్ ) రిజిస్ట్రేషన్ చేపించున్నారని ధనలక్షి ఆరోపించారు. అయితే ఆ భూమికి సంబంధించిన పట్టా పాసు పుస్తకం క్రాప్ లోన్ క్రింద కమలాపూర్ యూనియన్ బ్యాంక్ లో ఉందని అయినా జెట్టి సదానందం మాకు సమాచారం లేకుండా అధికారులతో కలిసి ఎలా రిజిస్ట్రేషన్ చేపించుకున్నారో అధికారులకు ఎంత ముట్టజెప్పారో అని దానికి పూర్తి బాధ్యత అధికారులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తన ఆడబిడ్డ భర్త జెట్టి సదానందం తన అత్త అయిన లక్ష్మి ని బెదిరిస్తూ మాపై లేని పోనీ ఆరోపణలు చేస్తూ మాకు అన్యాయం చెయ్యాలని చూస్తున్నాడని కనీసం మా అత్త లక్ష్మి ని రోజు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు భూమికి ధర పెరగడంతో మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తూన్నాడని ధనలక్ష్మి విలేకరులకు తెలిపారు. జెట్టి సదానందం అనే వ్యక్తి ధనలక్ష్మి కి అన్యాయం చేస్తున్నాడని గ్రామం లో మాట్లాడుదాం అని పెద్ద మనుషులు పిలవగా మేము రామని ఎం చేస్తారో చూస్తామని గ్రామస్తులకు విలువ ఇవ్వకుండా చెయ్యడం సరైంది కాదని గ్రామస్తులు తెలిపారు.

## మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో డ్రగ్స్ పట్టివేత

**జయభేరి, మాదాపూర్:**

అయ్యప్ప సొసైటీలో పాముపర్తి నవదీప్ సాయి చరణ్ డ్రగ్స్ అమ్ముతున్నారనే సమాచారం అందిండంతో ఎస్ టి ఎఫ్ టీం దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో ఇద్దరి నుంచి 3.2 గ్రాముల ఎండిఎం 66 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ నాగరాజ్ తెలిపారు. నిందతులిద్దరిపై కేసు నమోదు చేసారు.






## ఆర్థిక భరోసాగా సిఎంఆర్ఎఫ్ చెక్కు

- సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 23 :**

వర్గల్ మండలం గౌరారం గ్రామానికీ చెందిన మల్లెపల్లి అంజిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును సిద్ధిపేట జిల్లా డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్న వైద్యంకి ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచే గొప్ప కార్యక్రమం ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికంగా ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి గారిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మాజీ ఎంపిపి మోహన్, గౌరారం కాంగ్రెస్ నాయకులు గుండు నరసింహ గౌడ్, బోరక నరసింహులు, తాళ్ల భాను గౌడ్, పూదరి యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో పరిష్కారం కానీ భూ సమస్యలు

- దళితులకు అందుబాటులో లేని రెవిన్యూ అధికారులు



**జయభేరి, పరవాడ :**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం, పెంట సీమ బోనంగి గ్రామంలో గల దళితులు కొత్తపల్లి కుటుంబాలకు చెందిన సర్వేనెంబర్ 43/1 లో ఉన్న జిరాయితీ భూమిలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం జరిగినది.దీని కారణంగా గతంలో రీ సర్వే కూడా జరగలేదని కొత్తపల్లి కుటుంబీకులు ఆవేదన చెందుతున్నారు అంతేకాకుండా పెంటసీమ బోనంగి రెవిన్యూ పరిధిలో గల భూమిని దేశపాత్రునిపాలెం రెవిన్యూ డాక్యుమెంటుతో మా భూమిని కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని ఈ విషయం పలుమార్లు వీఆర్వో కి తెలియపరిచిన పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు.ఈ విషయంపై కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ పరిష్కార వేదికగా రెవిన్యూ సదస్సు కార్యక్రమంలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పరవాడ తాసిల్దారు అంబేద్కర్ కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన మా దిక్కు చూసే నాధుడే లేకపోయారని ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు పై విషయం తెలుసుకుందామంటే వీఆర్వో గ్రామంలోకి రావడం లేదు చేరవానికి అందుబాటులో ఉండడం లేదు అని వాపోతున్నారు. రెవిన్యూ సదస్సులు ఒట్టి బూటకమేనని ఇది కేవలం ప్రభుత్వ మనుగడ కోసమేనని ఈ సదస్సులో ఏ ఒక్క భూ సమస్య కూడా పేద ప్రజలకు సవ్యంగా జరగదని దళిత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మా దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ నిధులు దుర్వినియోగం బాధ్యులుపై చర్యలు తీసుకోండి

- ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వినతిపత్రం అందజేసిన అర్జిల్లి



**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా,పరవాడ మండలం,ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీకి సి సి రోడ్ల నిర్మాణం కొరకు మాహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ,పంచాయతీ నిధులు వెచ్చించి సుమారు 70.60 లక్షల రూపాయలతో ప్రభుత్వం సీసీ రోడ్ల నిర్మాణంకు నిధులను మంజూరు చేసి రోడ్లను పూర్తి చెయ్యడం జరిగింది అయ్యితే పంచాయతీ మాచింగ్ గ్రాంట్ కింద వచ్చిన ప్రభుత్వ నిధులతో ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయితీ సర్పంచ్ భర్త తన సొంత లే అవుట్ లలో సీసీ రోడ్లను వెయ్యడం జరిగిందని ఆరోపిస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన బాధ్యులుపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరిగి ఆ ప్రభుత్వ నిధులను అధికారులు రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిస్కర వేదికలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కి ఆంధ్రా మత్స్యకార జేఏసీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు అర్జిల్లి అప్పలరాజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## జడ్ పి ఫ్లోర్ లీడర్ గా పరవాడ జడ్పీటీసీ పి యస్ రాజు



**జయభేరి, పరవాడ:**

సిరసపల్లి అమరావతి రిసార్ట్స్ లో విశాఖ జిల్లా పరిషత్ చైర్మన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో జడ్పీటీసీల ఆత్మీయ కలయికలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని జడ్పీటీసీ అందరూ కుటుంబంతో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీలు అందరూ ఏకగ్రీవంగా పరవాడ జడ్పీటీసీ పయిల సన్యాసి రాజుని జడ్ పి ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్ పి సీఈఓ పి.నారాయణమూర్తి ,డి సీఈఓ కె.రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి



## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కి సన్మానం

- ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ

**జయభేరి, పరకాల, డిసెంబర్ 23:**

పరకాల పట్టణంలో డిగ్రీ కళాశాల స్థలాన్ని, బిల్డింగ్ సాంక్షన్ చేసిన సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సంతోష్ కుమార్ కి ఎస్ ఎఫ్ ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సల్మానించడం జరిగింది. ప్రిన్సిపాల్ చొరవతో డిగ్రీ కళాశాల భవనం భూమి పూజ చేసినందుకు డిగ్రీ కళాశాల భవనం కోసం తీవ్ర స్థాయిలో కష్టపడినందుకు గాను ప్రిన్సిపల్ కి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎన్నో మార్లు డిగ్రీ కళాశాల కోసం ప్రిన్సిపల్ కి వినతి పత్రం అలాగే ప్రజా ప్రతినిధులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే ఈ రోజు కళాశాల రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ మండల నాయకుడు బుజ్జ హేమంత్ పట్టణ కార్యదర్శి కోగిల సాయి తేజ భాను వర్షం అభి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారుల ఇష్టా రాజ్యం

- బడా బాబుల నిర్మాణాల జోలికి దూరంగా అధికారులు
- సామాన్య ప్రజలపై అధికారుల జులుం
- అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్న బాధితులు








**జయభేరి, డిసెంబర్ 23:**

అక్రమ కట్టడాలపై అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో పేదలకు ఒక న్యాయం, బడా బాబులకు ఒక న్యాయం అన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. రాంపల్లి నుండి చర్లపల్లి మార్గంలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నారు. అయితే రహదారి ఎదురుగా ఉన్న ఓ కట్టడాన్ని కూల్చిన అధికారులు, మరో నిర్మాణ భవనాన్ని కనీసం కూల్చకుండా వదిలేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ నిర్మాణ భవనం ఓ రాజకీయ నేతది అవడం వల్ల ఆ భవనం జోలికి పోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అయితె ఈ అరకొర కూల్చివేతలపై మున్సిపల్ అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వారికి ముడుపులు అందడం వల్లే ఆ కట్టడాల జోలికి పోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా సామాన్యులకు ఒక న్యాయం, బడా బాబులకు ఒక న్యాయం అన్న చందంగా అధికారుల పని తీరు ఉందని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని కలిసిన బండి రజనీ కుమార్

- హసన్ పర్తి బిఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 23:**

సోమవారం హనుమకొండలో ఒక శుభకార్యం కీ విచేయుచున మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని హసన్‌పర్తిలో మర్యాదపూర్వకంగా కలిసిన బిఅర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజనీ కుమార్. ఈ కార్యక్రమంలో వారితో పాటు 66 డివిజన్ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, పిఏసిఎస్ ఉపాధ్యక్షులు పాడ్డి మల్లారెడ్డి , 66వ డివిజన్ బిఅర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ యుగేందర్, యూత్ నాయకులు వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని కలిసిన

- పావుశెట్టి శ్రీధర్

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 23:**

సోమవారం హనుమకొండ లో ఒక శుభకార్యం కీ విచేయుచున మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని హసన్‌పర్తి లో మర్యాదపూర్వకంగా కలిసిన 66వ డివిజన్ బిఅర్ఎస్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్. ఈ సందర్భంగా మాజి మంత్రి హరీష్ రావు శ్రీధర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు హసన్‌పర్తి మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్ , పిఏసిఎస్ ఉపాధ్యక్షులు పాడ్డి మల్లారెడ్డి, 66వ డివిజన్ బిఅర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, బిఅర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ యుగేందర్, యూత్ నాయకులు వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష నిరసన దీక్షకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు

- మంద సంపత్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 23:**



సమగ్ర శిక్ష ఉద్యోగులు ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న ధర్నా శిబిరాన్ని సోమవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖలో అనుసంధానంగా ఉన్నటువంటి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది. పైగా గత ప్రభుత్వం ఉద్యమ కాలం నాడు కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆకాశము నుండి ఊడిపడలేదని మన తెలంగాణ బిడ్డలేనని గొప్పగా చెప్పుకొని 14 సంవత్సరాల ఉద్యమాన్ని నిర్మించింది. ఆ ఉద్యమం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాల ప్రభుత్వాన్ని టిఆర్ఎస్ పార్టీ నడిపింది. 10 సంవత్సరాల కాలంలో రెగ్యులర్ చేయకపోగా కనీసం నిత్యవసర సరుకులకు, రోజువారి ఖర్చులకు సరిపోయేటట్టు జీతం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ఒక మెసెంజర్ కు 8000 రూపాయలు మొదలుకొని అత్యంత ఎక్కువ జీతం పొందుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ కు 29500 కాబట్టి ఇందులో ప్రతి ఉద్యోగికి చాలీచాలని జీతమే వస్తుంది అని



అర్థమైంది. కనీస వేతన చట్టం ప్రకారం లేదా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టంలో ఉన్న దాన్ని అమలు చేయడం లేదు. కాంట్రాక్ట్ విధానం లేకుండా వీరినే రెగ్యులర్ ఉద్యోగులుగా నమోదు చేయాలని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం నీమ్మకు నీరెత్తినట్టే ఉంది.

గత ప్రభుత్వంలో ఎలక్షన్ల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నాలు చేస్తున్న సందర్భంలో ఇప్పటి ముఖ్యమంత్రి నాడు కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో సచివాలయంలో చాయ తాగించి రెగ్యులర్ చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులుగా ఎదురుచూసిన ఈ ప్రభుత్వం స్పందించలేదు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడి సంవత్సరం పూర్తయింది. అయినా సుప్రీంకోర్టు తీర్పును గౌరవించలేదు కనీస వేతన చట్టాన్ని కూడా గౌరవించలేదు. పైగా జాప్యం చేస్తున్నందున ఎదురు చూడలేక వీళ్లు ధర్నాకు దిగారు. వీరివి గొంతెమ్మ కోరికలు కావు. తీర్చదగినవని వాటిని వెంటనే పరిష్కరించాలి. ఈ ఉద్యమం ప్రారంభించిన నాటి నుండి ఉద్యమంలో ఒక్కొక్కరుగా పిట్టలు రాలినట్టు రాలుతున్నారు. నేరేడుచర్లలో సురేష్ కుమార్ నిజామాబాదులో నవిపేట ఆపరేటర్ ఖమ్మంలో కే. హైమావతి దేవరుప్పుల మండలం మెసెంజర్ యాకయ్య ధర్నా శిబిరం నుండి ఇంటికి వెళుతుండగా ప్రమాదానికి గురై చనిపోయారు.

ఇలా ఒక్కొక్కరుగా ఉద్యమంలో అసువులు బాస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదు. వెంటనే వీరిని రెగ్యులరైజ్ చేయాలని కెవిపిఎస్ గా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో వీరికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముదుసు నారాయణ, కాడబోయిన లింగయ్య, చందర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా ట్రాక్టర్స్ తోనే రైతులకు అత్యుత్తమ సేవలు

- మహీంద్రా ట్రాక్టర్స్ సర్వీస్ సెంటర్ కొండమల్లేపల్లి ఆథరైజ్డ్ డీలర్, ముడిగ మెకానిక్ శేఖర్ యాదవ్

**జయభేరి, కొండమల్లేపల్లి :**




రైతులకు అత్యుత్తమ సేవలు అందించడంలో మహీంద్రా ట్రాక్టర్స్ మొదటి స్థానంలో నిలిచిందని మహీంద్రా ట్రాక్టర్స్ కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ ముడిగ శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా లక్ష్మీనరసింహ ట్రాక్టర్ మెకానికల్ వర్క్స్ అండ్ స్పేర్స్ సర్వీస్ సెంటర్ లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహీంద్రా ట్రాక్టర్స్ యజమానులు, మెకానిక్ లు, రైతులతో కలిసి కేక్ కట్ చేసి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24న అన్ని సర్వీస్ సెంటర్లలో నిర్వహిస్తున్న కిసాన్ సేవ సర్వీస్ క్యాంప్ లో భాగంగా కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ లో కూడా నిపుణులైన టెక్నీషియన్స్ ద్వారా అందిస్తున్న సేవలను రైతులు, ట్రాక్టర్ యజమానులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రైతులకు ట్రాక్టర్స్ యజమానులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా సెంటర్లు పనిచేస్తాయన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా ట్రాక్టర్స్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే 40 లక్షలకు పైగా కష్టమర్లను సంతోష పరుస్తూ ముందుకు సాగుతున్న మహీంద్రా ట్రాక్టర్స్ యాజమాన్యానికి, విశేషంగా ఆదరిస్తున్న రైతులకు, ట్రాక్టర్స్ యజమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ లు వెంకటయ్య, శేఖర్ రెడ్డి, రాజు, సైదులు, అంజి, నాగరాజు, రైతులు, ట్రాక్టర్స్ యజమానులు గణేష్‌నాయక్, పాపా నాయక్, మోతిలాల్, కృష్ణయ్య, సత్యనారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## క్రిస్‌మస్ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**

క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని దేవరకొండ పట్టణ పరిధిలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్ మస్ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి దేవరకొండ నియోజక వర్గ క్రిస్టియన్ సోదర సోదరమణులకు అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే బాలు నాయక్ చెప్పారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు. విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా, విద్యార్థినీ విద్యార్థులను ఒక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు. నిరుపేద క్రిస్టియన్లకు డబుల్ బెడ్ రూం తో పాటు రాజకీయంలో సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. నిరుపేద క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఆర్డీఓ రమణా రెడ్డి, డీఎస్పీ గిరి బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, తహశీల్దార్ కిరణ్ కుమార్, CI నరసింహులు, SI అజ్మీరా రమేష్‌నాయక్, ఎంపిడిఒ లు డానియల్, పాస్టర్లు, దళిత క్రిస్టియన్ల నాయకులు ప్రభు, జాను, క్రిస్టియన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## లక్ష్యసాధనలో విద్యార్థి దశ అత్యంత కీలకం

- గ్రామీణ పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత హంస మెడికల్ కళాశాలది
- సమాజంలో.. వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది
- గట్టి పునాదితో ముందుకెళ్తే ఏదైనా సాధించొచ్చు

**జయభేరి, ములుగు, డిసెంబర్ 23 :**



సమాజంలో వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని, నిస్వార్థంతో రోగులకు సేవలందిస్తే గౌరవం గుర్తింపు దక్కుతుందని విశ్వ విశ్వాని డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా క్షీరసాగర్ హంస మెడికల్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. లక్ష్య సాధనలో విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకెళ్తే సాధించనిదంటు ఏమి ఉండదని స్పష్టం చేశారు. అయితే వైద్య కోర్సులో గ్రాడ్యుయేషన్ డే పవిత్ర కార్యక్రమం కాగా, అద్భుత ప్రతిభ కనబరచి పూర్తి చేసిన వైద్య వృత్తికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. ప్రణాళిక బద్ధంగా సేవలందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలని, లాభాపేక్ష లేకుండా సేవాభావంతో రోగులకు వైద్య సేవలు అందించాలని చెప్పారు. అత్యున్నత ఆశయంతో కోర్సు పూర్తి చేసుకొని రోగులకు చక్కటి సేవలు అందిస్తే వృత్తికి సార్థకత చేకూరుతుందని, సంపన్న వర్గాలకే పరిమితమైన వైద్య వృత్తిని నేడు గ్రామీణ పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత హంస మెడికల్ కళాశాలకు దక్కుతుందని స్పష్టం చేశారు. సమాజంలో నెలకొన్న పరిస్థితుల వలన నేడు వైద్యరంగం వ్యాపారంగా మారిందని, అయితే ఆ అపవాదు నుండి గట్టేక్కించే బాధ్యతను యువ వైద్యులు స్వీకరించాలని అన్నారు.



హంస మెడికల్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మాట్లాడుతూ 88 మంది వైద్య విద్యార్థులకు డాక్టర్ పట్టాలు అందజేయగా, భవిష్యత్తు పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పద్మజ, ప్రిన్సిపాల్ నూర్స్ షేహర్ ఖాన్, మెడికల్ సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆర్థిక సహాయం

- కున్రెడ్డి రాజశేఖర్ రెడ్డి




**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండలం కోదండపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి ఖర్చుల నిమిత్తం గుడిపల్లి మండలం కున్రెడ్డి రాజశేఖర్ రెడ్డి 5000 ఆర్థిక సహాయం చేసినారు కోదండ పురం గ్రామవాసులు రాజశేఖర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించినారు సహాయం చేసే గుణం లో దాన కర్ణుడని రాజశేఖర్ రెడ్డిని అభినందించినారు.

# మూవీభేరి

## నేను చేసిన అతిపెద్ద తప్పు అదే..

హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ రీసెంట్‌గా గాయపడిన విషయం తెలిసిందే. అయితే.. ఆమె గాయానికి గల కారణం మాత్రం ఎవరికీ తెలీదు. రీసెంట్‌గా ఈ విషయంపై రకుల్ స్పందించింది. తానెందుకు గాయపడిందో ఓ ఇంటర్వ్యూలో వివరంగా చెప్పింది. 'అది అక్టోబర్ 5. ఎప్పట్లాగే ఉదయం జిమ్‌కి వెళ్లాను. 80 కేజీలు లిఫ్ట్ చేశాను. ఉన్నట్టుండి వెన్నులో నొప్పి మొదలైంది. జిమ్‌లో ఇలాంటి నొప్పులు సహజం. అందుకే పట్టించుకోలేదు. ఇంటికెళ్లి, రెడీ అయ్యి షూటింగ్‌కి వెళ్లిపోయాను. నేను చేసిన అతిపెద్ద తప్పు అదే. షూటింగ్ ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చాక, నొప్పి అధికమైంది. వంగలేకపోయాను. చివరకు దుస్తులు కూడా మార్చుకోలేకపోయాను. జిమ్‌కి వెళ్లడం ఆపితే తగ్గిపోతుందిలే అనుకొని నాలుగురోజులు జిమ్‌కి గ్యాప్ ఇచ్చాను. నాలుగోరోజు నడుము కింద భాగం మొద్దుబారిపోయింది. బీపీ కూడా డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాను. ఇంట్లో వాళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. జిమ్ చేసేవాళ్లు వెన్నునొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు. అది లైఫ్‌నే ప్రమాదంలో పడేసే ఛాన్సుంది. ఏదేమైనా ప్రస్తుతమైతే నా ఆరోగ్యం కుదుటపడింది. నేను బాగానే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది రకుల్.





## స్పిరిట్‌లో మృణాల్ ?

అరంగేట్రం చేసిన అనతికాలంలోనే తెలుగులో మంచి గుర్తింపును సంపాదించుకుంది మరాఠీ భామ మృణల్ ఠాకూర్. సీతారామం, హాయ్ నాన్న చిత్రాల్లో ఈ భామ అభినయానికి ప్రశంసలు లభించాయి. ప్రభాస్ 'స్పిరిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. సందీప్‌రెడ్డి వంగా డైరెక్ట్ చేయబోతున్న 'స్పిరిట్' మూవీ ఇప్పటికే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా ఇదే కావడంతో భారీ అంచనాలేర్పడ్డాయి. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ దశలో ఉంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్ ఠాకూర్ ఖరారయ్యే అవకాశాలున్నాయని ముంబయి సినీ సర్కిల్స్‌లో వార్తలొస్తున్నాయి. ఇదే అతిపెద్ద ఆఫర్ అవుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

## సతీలీలావతితో లావణ్య త్రిపాఠి గ్రాండ్ కమ్ బ్యాక్..

అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చింది లావణ్య త్రిపాఠి. హ్యాపీ బర్త్ డే (2022) సినిమా తర్వాత వరుణ్‌తేజ్‌తో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి లావణ్య త్రిపాఠి కొణిదెలగా మారిపోయింది. ఈ భామ కొంతకాలం సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు సతీలీలావతి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు ప్రకటించింది. ఇప్పటికే లావణ్య త్రిపాఠి బర్త్ డే స్పెషల్ టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. కొంతకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ భామ సతీలీలావతిగా గ్రాండ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని గట్టిగానే ఫిక్సయినట్టు అర్థమవుతోంది. సినిమా అనౌన్స్‌మెంట్ సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు చాలా సంతోషిస్తున్నా. కథతోపాటు అద్భుతమైన రైటప్, సాలిడ్ టీం నా దృష్టిని ఆకర్షించింది. వచ్చే ఏడాది సతీలీలావతి సినిమాను షురూ చేయడం చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. కొత్త సంవత్సరాన్ని ప్రారంభించేందుకు అద్భుతమైన మార్గం ఇది.. అంటూ ట్వీట్ చేసింది. లావణ్య ట్వీట్ చూస్తుంటే ఈ సారి భారీ సక్సెస్‌ను టార్గెట్ పెట్టుకుందని అర్థమవుతోంది. ఇక పెళ్లి తర్వాత చేస్తున్న కొత్త ప్రాజెక్ట్ సక్సెస్ అవ్వాలని అభిమానులు, ఫాలోవర్లు అందరూ విష్ చేస్తున్నారు. ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నాడు. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ బ్యానర్లపై నాగమోహన్‌బాబు ఎం, రాజేష్.టి నిర్మిస్తున్నారు. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నాడు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com